హ్యాపీ న్యూ ఇయర్


నరసన్నపేట: పాఠశాల ఆవరణలో విద్యార్థులు వేసిన ముగ్గులు

జిల్లాలోని పలు పాఠశాలల్లో న్యూ ఇయర్ వేడుకలు మంగళవారం నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులు ముగ్గులతో నూతన సంవత్సరాన్ని ఆహ్వానించారు. అలాగే పలు షాపుల్లో వేడుకల కోసం సిద్ధం చేసిన కేకులు ఆకట్టుకున్నాయి. అదేవిధంగా మార్కెట్లు రద్దీగా మారాయి.

– సాక్షి నెట్‌వర్క్


నరసన్నపేట: 2025కి స్వాగతం పలుకుతూ వేసిన ముగ్గు


కొత్తూరు: అమ్మకానికి ఉంచిన రంగులు


కొత్తూరు: పాత పొనుటూరు యూపీ పాఠశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

కార్యకర్తలు ధైర్యంగా ఉండాలి


కార్యకర్తలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కృష్ణదాస్

సారవకోట: కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సూచించారు. మండలంలోని బొంతు గ్రామంలో ఆ గ్రామానికి చుట్టుపక్కల ఉన్న పలువురు కార్యకర్తలతో సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని సమయాల్లో కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి ఎప్పటికప్పుడు తీసుకెళ్లాలని కోరారు. ఆయనతో పాటు డీఎల్‌డీఏ మాజీ చైర్మన్ నక్క తులసీదాస్, యాళ్ల శ్యామసుందరరావు, కాళ్ల సింహాచలం, బొంగు కొండయ్య, మామిడి కాంతారావు, వెలమల సింహాచలం తదితరులున్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ


యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

హిరమండలం: ఏపీటీఎఫ్ క్యాలెండర్, డైరీని మండల విద్యాశాఖాధికారి కె.రాంబాబు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏపీటీఎఫ్ నేతలు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు రమేష్, జగన్‌మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.


ఏపీటీఎఫ్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న ఎంఈవో రాంబాబు

హిరమండలం: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) క్యాలెండర్, డైరీని మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నారా శంకర్‌రావు మాట్లాడుతూ యూటీఫ్ నేతలు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కోరాడ ఎంపీయూపీ పాఠశాల హెచ్‌ఎం ఎం.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దేవదాయ భూముల రక్షణకు చర్యలు


విచారణ జరుపుతున్న దేవదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌చార్జి ఏసీ రమణి

పొందూరు: జిల్లాలో దేవదాయశాఖ పరిధిలోని దేవాలయాలకు సంబంధించిన 13 వేల ఎకరాల భూములను పరిరక్షించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా దేవదాయ, ధర్మాదాయశాఖ ఇన్‌చార్జి అసిస్టెంట్ కమిషనర్ వైవీ రమణి అన్నారు. స్థానిక కంచి కామాక్షి కమిటీ సభ్యుడు జి.రాజాచార్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం విచారణ చేశారు. కంచి కామాక్షి అమ్మవారి ఆలయంలో విశ్వబ్రాహ్మణ సేవా సంఘం అంతర్గత విభేదాలు కారణంగా విచారణ జరుపుతున్నామని చెప్పారు. ఆలయ ప్రతిష్టను కాపాడాలని సర్పంచ్ రేగిడి లక్ష్మి, మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మిలు ఇన్‌చార్జి అసిస్టెంట్ కమిషనర్ రమణిని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లాలో 130 దేవాలయాలకు దూపదీప నైవేద్యం పథకం కింద రూ.10 వేలు చొప్పున అందిస్తున్నామని చెప్పారు. దేవదాయశాఖకు సంబంధించి 40 రిజిస్టర్, 22–ఏ రిజిస్టర్లు ఆధారంగా 13 వేల ఎకరాల మాన్యం ఉందని చెప్పారు. దానిలో సుమారు 4 వేలు ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు గుర్తించామన్నారు. ఆక్రమణకు గురైన దేవాదాయ భూముల్లో నిర్మాణాలు చేపట్టిన వారికి, భూములు విక్రయించిన వారిపై చట్టరీత్యా, న్యాయపరమైన చర్యలు తప్పవని చెప్పారు.





2వ తేదీ నుంచి సోషల్ ఆడిట్


మాట్లాడుతున్న డ్వామా డీఈవో స్వరూపారాణి

నరసన్నపేట: మండలంలో 2023–24 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులకు సంబంధించిన సోషల్ ఆడిట్ 2వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు డ్వామా డీఈవో స్వరూపారాణి అన్నారు. స్థానిక మండల పరిషత్ పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం సోషల్ ఆడిట్‌పై అన్ని శాఖల అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.20.53 కోట్లతో వివిధ పనులు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాల్లోకి సోషల్ ఆడిట్ బృందం వచ్చినప్పుడు పూర్తిగా సహకరించాలని కోరారు. ఎస్ఆర్‌పీ రామారావు, ఎంపీడీవో మధుసూదనరావులు మాట్లాడుతూ సోషల్ ఆడిట్ బాధ్యతగా నిర్వహించాలని, విమర్శలకు తావు లేకుండా చేయాలన్నారు. ఏపీవో యుగంధర్ మాట్లాడుతూ పూర్తిగా సహకరిస్తామని, అవసరమైన రికార్డులు ఆడిట్ బృందానికి ఇస్తామన్నారు.

విద్యార్థులకు దుస్తుల వితరణ


విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

కొత్తూరు: మండలంలోని కర్లెమ్మ, మహాసింగి, కొత్తూరుతో పాటు పలు ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న పేద పిల్లలకు దుస్తులను ఎంఈవో శ్రీనివాసరావు, కర్లెమ్మకు చెందిన ఎద్దు సుందర నారాయణ వరహాలమ్మ చారిటబుల్ ట్రస్టు చైర్మన్, విశాంత హెచ్‌ఎం ఎద్దు గోపాలదాసు నాయుడులు పంపిణీ చేశారు. గోపాలదాసు నాయుడు కుమారుడు అంబిరేషన్ నాయుడు ఉపాధ్యాయ వృత్తి చేస్తూ మృతి చెందారు. అంబిరేషన్ నాయుడు జ్ఞాపకార్థం డ్రస్సులు పంపిణీ చేసినట్లు గోపాలదాసు నాయుడు చెప్పారు. కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ బండారు రవికుమార్, స్థానిక ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎ.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.







పోటీతత్వం అలవర్చుకోవాలి

పాతపట్నం: విద్యార్థి దశ నుంచే పోటీతత్వం అలవర్చుకోవాలని ప్రధానోపాధ్యాయుడు బి.ప్రభాకర్ అన్నారు. పాతపట్నం అచ్చుతాపురం వద్ద ఉన్న రవీంద్రభారతీ పాఠశాలలో చిన్నారులతో ముందోస్తు నూతన సంవత్సర వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులతో ప్రధానోపాధ్యాయుడు కేక్ కట్‌చేసి విద్యార్థులందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన విద్యావిధానంలో పోటీలో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్ట్స్ సంస్థ సేవలు నిరుపమానం

బూర్జ: మండలంలో ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న సేవలు నిరుపమానమని ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ రెడ్డి కుమార్ అన్నారు. పెద్దపేట ఆర్ట్స్ సంస్థలో ఆదివాసీ సాధికారత, యువత అభివృద్ధి కార్యక్రమం ఆర్ట్స్ సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీ ప్రాంతాల్లో స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ సంస్థలు కలిసి పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. ఆదివాసీ యువత సాధికారితకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని, గ్రామాల్లో రైతు ఉత్పత్తి కంపెనీలో మార్కెటింగ్, వస్తు విలువ ఆధారిత అభివృద్ధి జరగాలన్నారు. ఆర్ట్స్ సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావు మాట్లాడుతూ సంస్థ ద్వారా ఆదివాసీలకు అందించిన సేవలు వివరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణనాయుడు, ఏవో ఎస్.శ్రీనివాసరావు, ఎంఈవో ఎస్.శ్యామసుందరరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బి.లక్ష్మీనారాయణ (చిట్టిబాబు) తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఊంజల్ సేవ

నరసన్నపేట: స్థానిక గీతా మందిరంలో మంగళవారం ధనుర్మాసం సందర్భంగా ఊంజల్ సేవ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 16 పాసరంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు సూరిబాబు ఆధ్వర్యంలో ధనుర్మాస ఉత్సవాలు గడిచిన 14 రోజులుగా నిర్వహిస్తున్నారు.



















